
ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

# చంద్రబాబుకు డీహైడ్రేషన్..

## క్లారిటీ ఇచ్చిన జైళ్లశాఖ డీఐజీ

రాజమండ్రి- ప్రభాత సూర్యుడు



ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్నారు.. అయితే, ఆయన స్వల్ప అస్వస్థతకు

మిగతా 2లో...

RANGAREDDY, EDITION : 01, VOLUME :147 EDITOR:CHERUKU UPENDAR, DATE : THURSDAY 11 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 147 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 12 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-






# నకిరేకల్‌లో.. నెగ్గేదెవరు?

- వేముల వీరేశం విజయం నల్లేరు మీద నడకేనా ?
- స్వచ్ఛంద సేవ, ప్రజాబలమే ఆయన్ను గెలిపిస్తుందా!
- కాంగ్రెస్ అభయ 'హస్తం'తో మెజారిటీ ఖాయమా!
- కామ్రేడ్లు సహచరుడికి భుజం కలుపనున్నారా!
- ఆరు నూరైనా వీరంటున్నదే విజయమంటున్న ప్రజలు







ప్రభాత సూర్యుడు, స్టేట్‌బ్యూరో ప్రతినిధి

కొంత కాలంగా అయోమయంగా ఉన్న నకిరేకల్ పాలిటిక్స్‌లో వేముల వీరేశం కాంగ్రెస్ లో చేరికతో ఒక్కసారిగా జోష్?వచ్చింది. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజా బలానికి, సిట్టింగ్ ఎమ్మెల్యే డబ్బు సంచులకు మధ్య పోటీ హెూరాహెూరీగా సాగనుందన్న వాదన వినిపిస్తోంది. అధికార పార్టీ ఎన్ని వందల కోట్లతో వచ్చినా.. నకిరేకల్ గడ్డపై 'హస్తం' హవాను ఆపలేరని కాంగ్రెస్ క్యాడర్, వీరేశం ఫాలోవర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా సరే మరోసారి తన బెర్తును నిలబెట్టుకోవాలని చిరుమర్తి లింగయ్య పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. వెరసి నకిరేకల్? నియోజకవర్గ ఎన్నికలు హాట్ హాట్‌గా సాగేలా కనిపిస్తున్నాయి.

**2009లో నియోజకవర్గ పునర్విభజనలో ఏర్పడిన నకిరేకల్..**

నల్గొండ జిల్లాలో నకిరేకల్? నియోజకవర్గం 1957లో ఏర్పడింది. ప్రస్తుతం నియోజకవర్గంలో దాదాపు 2.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్, రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు మండలాలతో కలిపి నకిరేకల్ (ఎస్సీ) రిజర్వ్‌డ్‌గా మారింది. అంతకు ముందు నాన్ రిజర్వ్‌డ్‌గా ఉన్న టైమ్‌లో నకిరేకల్ కమ్యూనిస్టుల కంచుకోటగా ఓ వెలుగు వెలిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్ష పార్టీలకు బలమైన కేంద్రంగా నిలిచింది. బొమ్మగాని ధర్మ భిక్షం మొదలుకుని, నర్రా రాఘవరెడ్డి, నోముల నర్సింహ్మయ్య లాంటి నేతలు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారుడు వేముల వీరేశం మొట్టమొదటిసారిగా నకిరేకల్ నుంచి విజయకేతనం ఎగరవేశారు. 2014 18 మధ్య కాలంలో నియోజకవర్గంలో తనదైన మార్క్‌తో తిరుగులేని నేతగా ఎదిగారు. కానీ 2018లో వచ్చిన ముందస్తు ఎన్నికల్లో వీరేశం.. ఓ ఇండిపెండెంట్ కు వచ్చిన ట్రక్కు గుర్తు వల్ల స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు.

**వీరేశం గెలుపు ఖాయమేనా?**

ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ భావిస్తున్న నియోజకవర్గాల్లో నకిరేకల్ ఒకటి. మిగతా స్థానాల్లో పరిస్థితి ఎలా ఉన్నా... నకిరేకల్?నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున అభ్యుదయ భావాలు, ప్రజా బలం కలిగిన యువనాయకుడు వేముల వీరేశం బరిలో నిలవడం దాదాపు ఖాయమైనట్లే.! వీరేశం ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో టికెట్ కన్ఫామ్ హామీతోనే పార్టీలో చేరారని తెలుస్తోంది. జనశక్తి నేతగా, మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన వీరేశం ప్రజల కష్టనష్టాలను చాలా దగ్గరగా చూశారు. తనదైన విధానాలతో ప్రజలకు కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ నియోజకవర్గమంతా తన క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా చిరుమర్తి లింగయ్యను రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్?, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈసారి వేముల వీరేశంను గెలిపించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతానని నకిరేకల్ వేదికగా ప్రకటించారు. వీరేశం గెలుపు ఎప్పుడో ఖాయమైందని మెజారిటీ పెంచుకుంటే చాలు అంటూ ధీమా వ్యక్తం చేశారు. నల్గొండలో తనకు ఎక్కువ మెజారిటీ వస్తుందో, లేదా వీరేశంకు ఎక్కువగా వస్తుందో చూడాలనడం కొసమెరుపు కూడా.. వెంకట్‌రెడ్డి ఇచ్చిన ఈ ధీమా తనకు వెయ్యి ఏనుగుల బలమని వీరేశం ప్రకటించాడు కూడా..

**సొంత చరిష్మాయే వీరేశం బలం..**

ఎన్నికల గుర్తు కారణంగా ఓడిపోయిన వీరేశం తాను ఎమ్మెల్యేగా ఓడిపోయానని ప్రజా సేవ ఏనాడు ఆపలేదు. దాంతో ఆయనకు వ్యక్తిగతంగా నియోజకవర్గంలో సానుభూతి సుమారు 60 శాతం కంటే ఎక్కువగా పెరిగింది. ముఖ్యంగా వీరేశం కరోనా కష్టకాలంలో నియోజకవర్గంలోని .. అన్ని మండలాల్లో గ్రామ గ్రామాన తిరుగుతూ ఇంటి మనిషిలా స్వచ్ఛందంగా సేవలందించారు. కరోనా వచ్చిందంటేనే ఆమడ దూరంలో కుటుంబ సభ్యులు కూడా ఉన్న పరిస్థితుల్లో కరోనాతో చనిపోయిన వారి మృతదేహాలను కూడా ఆయన ఖననం చేశారు. సొంత కుటుంబ సభ్యులు కూడా డెడ్?బాడీలను ముట్టుకోని పరిస్థితుల్లో ఆయన స్వతహాగా ఇలా చేయడంతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. దాంతో ఆయనపై ప్రజల్లో సానుభూతి బాగా పెరిగింది. అప్పటి నుంచి ఆయనను నియోజకవర్గ ప్రజలు ఒక కుటుంబ సభ్యుడిగా చూస్తున్నారు. ఆయన పీడీఎస్?యూ, జనశక్తి ఉద్యమాల నుంచి రావడంతో నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో క్యాడర్? ఎక్కువగా ఉంది.

**నకిరేకల్?లో.. పార్టీల వారీగా ఓటు బ్యాంకు..**

ఇండిపెండెంట్?గా బరిలో నిలిచినా.. గెలిచేలా నియోజకవర్గంలో బాటలు వేసుకున్న వీరేశం కు కాంగ్రెస్?పార్టీ నుంచి పోటీ చేయడం భారీ మెజారిటీ సమకూర్చే అవకాశం ఉంది. పార్టీలకు ఓటు బ్యాంకు పరంగా చూస్తే.. నకిరేకల్?నియోజకవర్గంలో బీఆర్‌ఎస్?కు 30 శాతం, కాంగ్రెస్?41 శాతం, బీజేపీ 10, ఇతరులు 19 శాతం ఉన్నారు. ఈ 19 శాతంలో సగం వీరేశంకు వచ్చినా భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉంది.

**కామ్రేడ్లు వీరేశం వైపే..**

నకిరేకల్ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట. సీపీఎం అడ్డా..1962 నుంచి ఇక్కడ సీపీఎం హవా నడుస్తోంది. 1957లో మొదట పీడీఎఫ్? గెలవగా..ఆ తర్వాత నుంచి సీపీఎం గెలుస్తూ వస్తుంది. 1972లో కాంగ్రెస్ ఒకసారి గెలిచింది. అంతే ఇంకా అన్నీ సార్లు సీపీఎం గెలిచింది. 2004 వరకు సీపీఎం నకిరేకల్ లో 9 సార్లు గెలిచింది. అయితే 2014 లో వేముల వీరేశంకు కమ్యూనిస్టులు ఔట్?రైట్?గా సపోర్ట్? చేయడంతో ఆయన ఆ ఎన్నికల్లో గెలుపొందారు. అనంతరం 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి లింగయ్య గెలిచారు. అప్పుడు కూడా కాంగ్రెస్ కు టీడీపీ, కమ్యూనిస్టుల మద్దతు ఉండడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు కాంగ్రెస్?తో పొత్తు పెట్టుకునే అవకాశాలు మెజారిటీగా ఉండడంతో వీరేశం కు భారీ మెజారిటీ వచ్చే అవకాశం కూడా ఉంది.

**'వీరన్న యువసైన్యం' ఆయువు పట్టు..**

ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది కంపెనీలతో "మెగా జాబ్ మేళా" లు నిర్వహించారు. అలా నియోజకవర్గంలోని యువతకు వేలాది సంఖ్యలో ఉద్యోగాలు ఇప్పిస్తూ.. వారికి దగ్గరయ్యారు. ఆయన ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రారంభించిన

మిగతా 2లో...

# నకిరేకల్‌లో నెగ్గేదెవరు?





(మొదటి పేజీ తరువాయి)
నాటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గవర్నమెంట్?స్కూళ్లలో వలంటీర్ల ద్వారా ఆంగ్ల విద్యను అందించారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రజలకు ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలకు ఉద్దీపన ద్వారా సుమారు 3 నెలలు ఫ్రీ కోచింగ్ అందించారు.

**వీరేశంనే గెలిపించుకుంటాం..**

'మాకు కావలసింది అధికారం ఉన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాదు.. అధికారం..ఎమ్మెల్యే పదవి ఉన్నా.. లేకున్నా.. ఆపదొచ్చింది అంటే మా మధ్యన వాలిపోయే.. కరోనా కాలంలో మా ప్రాణాలకు తన ప్రాణాలు అడ్డేసి కాపాడిన వేముల వీరేశం మాకు కావాలి. ఆయనను ఓడించాలని అధికార పక్షం ఎన్ని ఎత్తులు వేసి.. డబ్బు మూటలతో వచ్చినా.. ఎన్ని కుట్రలు పన్నినా.. ఈసారి వీరేశం విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం' అని నియోజకవర్గ ప్రజలు ముక్త కంఠంతో చెప్తున్నారు.

## 15 నుంచి కేసీఆర్ మీటింగ్స్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారు. త్వరలోనే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనారోగ్యం నుంచి కోలుకుని ఎన్నికల ప్రచారం మొదలుపెట్టేందుకు ప్లాన్ చేశారు. ఈ మేరకు కేసీఆర్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను బీఆర్ఎస్ విడుదల చేసింది. అక్టోబర్ 15న హుస్నాబాద్ నుంచి కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. గజ్వేల్ లో మధ్యాహ్నం 1 - 2 గంటల మధ్య నామినేషన్, అదే రోజు మధ్యాహ్నం 2- 3 గంటలకు కామారెడ్డిలో నామినేషన్ వేసిన అనంతరం సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

**సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ వివరాలివే..**

**అక్టోబర్ 15 - హుస్నాబాద్**
**అక్టోబర్ 16 - జనగాం, భువనగిరి**
**అక్టోబర్ 17 - సిరిసిల్ల, సిద్దిపేట**
**అక్టోబర్ 18 - జడ్చర్ల, మేడ్చల్**
**అక్టోబర్ 26 - అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడు**
**అక్టోబర్ 27 - పాలేరు, స్టేషన్ ఘన్‌పూర్**
**అక్టోబర్ 29 - కోదాడ, తుంగతుర్తి, ఆలేరు**
**అక్టోబర్ 30 - జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్**
**అక్టోబర్ 31 - హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ**
**నవంబర్ 01 - సత్తుపల్లి, ఇల్లెందు**
**నవంబర్ 02 - నిర్మల్, బాల్కొండ, ధర్మపురి**
**నవంబర్ 03 - భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల**
**నవంబర్ 05 - కొత్తగూడెం, ఖమ్మం**
**నవంబర్ 06 - గద్వాల్, మఖ్తల్, నారాయణపేట**
**నవంబర్ 07 - చెన్నూరు, మంథని, పెద్దపల్లి**
**నవంబర్ 08 - సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి**
**నవంబర్ 09 - గజ్వేల్ లో మధ్యాహ్నం 1 - 2 గంటల మధ్య నామినేషన్**
అదే రోజు మధ్యాహ్నం 2- 3 గంటలకు కామారెడ్డిలో నామినేషన్
సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

### అధికారంలోకి వస్తే
## గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు

**స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి అవకాశాల్లోనూ వర్తింపు**
**కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి**

**మేడారం- ప్రభాత సూర్యుడు :** బీజేపీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే.. రాష్ట్రంలో వారి జనాభా ప్రాతిపదికన 10 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి అవకాశాల్లోనూ గిరిజన యువతీ, యువకులకు ఈ రిజర్వేషన్లను అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. బుధవారం ములుగు జిల్లా మేడారంలో కొలువైన వనదేవతలు సమ్మక్క, సారలమ్మల దర్శనం చేసుకున్న కేంద్రమంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని, దీని నిర్మాణానికి తొలి విడతగా దాదాపు రూ.900 కోట్లను కేటాయించడంతోపాటుగా.. ఈ విశ్వ విద్యాలయానికి సమ్మక్క, సారక్క పేరును పెట్టిన ప్రధానమంత్రికి.. గిరిజన సమాజం తరపున, తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు, గిరిజన వీరుల త్యాగాలను యావద్భారతం స్మరించుకునేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. హైదరాబాద్ లో రూ. 25 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన స్మారక మ్యూజియం నిర్మాణం చేపట్టబోతున్న విషయాన్ని, 6.5 కోట్ల కేంద్ర నిధులతో గిరిజన పరిశోధన సంస్థ ప్రారంభానికి సిద్దంగా ఉన్న విషయాన్నీ ఆయన వెల్లడించారు. ములుగు జిల్లాలోని రుద్రేశ్వర ఆలయం (రామప్ప గుడి)కి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చే విషయంలోనూ ప్రధానమంత్రి ప్రత్యేక చొరవతీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ గిరిజన సమాజాభివృద్ధి కోసం.. ఇటీవలే మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ములుగులో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయ స్థాపనకు పచ్చజెండా ఊపడంతోపాటుగా.. రూ.889 కోట్లు కేటా యిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర వేశారు.



ఈ సెంట్రల్ యూనివర్సిటీకి మన ఆరాధ్యదేవతలైన 'సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం'గా పేరు పెట్టడం.. గిరిజన సంస్కృతికి, తెలంగాణ సంప్రదాయాలకు మోదీ గారు ఇస్తున్న గౌరవానికి నిదర్శనం. ఈ యూనివర్సిటీ ద్వారా..తెలంగాణ గిరిజన సమాజం రూపురేఖలే మారిపోతాయి. ఇందులో సందేహం లేదు. మన ములుగు జిల్లాలో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం.. దీనికి మన వన దేవతల పేర్లు పెట్టడం.. రూ.889 కోట్లు కేటాయించిన సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి మీ అందరి తరపున, తెలంగాణ ప్రజలందరి తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను.దీంతోపాటుగా గిరిజనుల కోసం ఏకలవ్య మోడల్ స్కూళ్లు, గిరిజన ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, గిరిజన పోరాట యోధులను గౌరవించుకునేలా.. వారి స్మారకంగా.. దేశవ్యాప్తంగా మ్యూజియాల నిర్మాణానికి నిధుల కేటాయింపు చేస్తోంది. దీంట్లో భాగంగానే.. తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా.. స్వాతంత్ర్య పోరాటం, రజాకార్ల ఆకృత్యాలపై పోరాడిన గిరిజన వీరులకు సరైన గుర్తింపును ఇస్తూ.. రూ. 34 కోట్లతో హైదరాబాద్ లోని ఆబిడ్స్ లో గిరిజన స్మారక మ్యూజియం నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.ఇది కాకుండా.. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో విద్యా రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ వర్గాల్లో అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో రూ.420 కోట్లతో.. 17 కొత్త 'ఏకలవ్య పాఠశాలలను' కేంద్రం ఏర్పాటుచేసిందదని అన్నారు.

### చంద్రబాబుకు
## డీహైడ్రేషన్..

(మొదటి పేజీ తరువాయి)
గురయ్యారని.. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో చంద్రబాబు డీహైడ్రేషన్‌కు గురయ్యారనే వార్తలు వచ్చాయి.. వేడి, ఉక్కబోత ఎక్కువగా ఉన్నట్టు ఆయనను మంగళవారం ములాకత్‌లో కలిసిన కుటుంబసభ్యులకు చెప్పినట్టు.. దీంతో వారిలో ఆందోళన మొదలైనట్టు సమాచారం.. అయితే, దీనిపై కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ కిరణ్ స్పందించారు.. చంద్రబాబుకి డీహైడ్రేషన్ కి గురైనట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని కొట్టిపారేశారు..చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఇబ్బంది ఉంటే కచ్చితంగా నాకు సమాచారం వస్తుందన్నారు కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్.. డీహైడ్రేషన్ కి గురైనట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదన్న ఆయన.. చంద్రబాబుకి కోర్టు గైడెన్స్ ప్రకారం సౌకర్యాలు కల్పిస్తున్నాం.. రోజుకి మూడు సార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. తనకు అనారోగ్యంగా ఉన్నట్లు కూడా చంద్రబాబు చెప్పలేదన్నారు.. ప్రోటోకాల్ ప్రకారం తమ పని తాము చేస్తున్నట్టు వెల్లడించారు కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్. మరోవైపు.. రేపటి నుంచి నాలుగు రోజులు పాటు సెలవు పై వెళ్లనున్నారు రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్.. దీంతో, ఇంఛార్జి సూపరింటెండెంట్‌గా డిప్యూటీ సూపరింటెండెంట్ రాజ్ కుమార్‌కి బాధ్యతలు అప్పగించారు ఉన్నతాధికారులు.

### రెండో రోజు సిఐడి విచారణకు
## నారా లోకేష్



**అమరావతి - ప్రభాత సూర్యుడు:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో రెండో రోజూ బుధవారం నాడు సీఐడీ విచారణకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజ రయ్యారు. చెప్పిన సమాయానికి కంటే ముందుగానే లోకేష్, తాడేపల్లిలోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విచారణ కొనసాగింది. అయనతోపాటు న్యాయవాది గింజుపల్లి సుబ్బారావు వున్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు మంగళవారం తొలిరోజు 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లోకేష్ను సీఐడీ అధికారులు విచారించారు. ఇన్నర్ రింగ్ రోడ్డుతో సంబంధం లేకుండా ఎక్కువ ప్రశ్నలు హెరిటేజ్ గురించే సీఐడి అడిగిందని విచారణ తరువాత లోకేష్ తెలిపారు. మంగళవారం విచారణ ముగిశాక మళ్లీ 41 ఏ నోటీసు జారీ చేసి బుధవారం కూడా విచారణకురమ్మని సీఐడీ ఆదేశించిన విషయం తెలిసిందే.

## వారంటీ లేని పార్టీ కాంగ్రెస్

**కరీంనగర్- ప్రభాత సూర్యుడు :** బీఆర్ఎస్ మేనిఫెస్టోతో 2 సార్లు ప్రజల మైండ్ బ్లాంక్ అయ్యింది. ఈసారి బీఆర్ఎస్ మైండ్ బ్లాంక్ అయ్యే తీర్పు ఇవ్వబోతున్నరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమంటూ ప్రగల్భాలు పలికిన కేసీఆర్ మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా చెత్తబుట్టకే పరిమితం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ సహా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు శరం ఉంటే... మేనిఫెస్టో హామీలెందుకు అమలు చేయలేదో అమర వీరుల స్థూపం వద్దకు వచ్చి చర్చించేందుకు సిద్ధం కావాలంటూ సవాల్ విసిరారు. ఎన్నికల్లో మళ్లీ ఎలాగైనా గెలవాలని కుట్ర చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు తొత్తులుగా పనిచేసే వాళ్లకే పోస్టింగులిచ్చుకున్నారని చెప్పారు. అన్ని శాఖల అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం ఇంటెలిజెన్స్ అధికారులను ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలను నమ్మేదెవరని ప్రశ్నించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడే నీచమైన పార్టీ ఎంఐఎం అని చెప్పిన బండి సంజయ్ ఆ పార్టీకి చీమునెత్తురుంటే తెలంగాణ అంతటా పోటీ చేయాలని సవాల్ విసిరారు.

## మానవతను చాటుకున్న

# సుబ్బురు పాండు మల్లిక దంపతులు



**ఇబ్రహీంపట్నం-ప్రభాత సూర్యుడు:** ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తాళ్లపల్లి శివకుమార్ రోడ్డు ప్రమాదం లో మరణించిన విషయాన్నీ స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఓబీసిసెల్ చైర్మన్ సుబ్బురు పాండు ఎ బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుబ్బురు మల్లిక పోచారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యంతో ఉండాలని చెప్పి మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,10,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . వారి కుటుంబ సభ్యులు సుబ్బారు దంపతులకు కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ నాయకురాళు కల్పన లావణ్య, సత్యా రాణి మీనా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకలా

# ఎంఆర్ఆర్ యువసేన పనిచేయాలి

### టిపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన కు సంబంధించిన పలువురికి బుధవారం మధ్యాహ్నం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఎం ఆర్ ఆర్ యువసేన ఎ బ్లాక్ అధ్యక్షుడు మంకాల కరుణాకర్. ఎమ్ ఆర్ ఆర్ యువసేన నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ముచ్చర్ల సంపత్, ఎం ఆర్ ఆర్ యువసేన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా రావణమోని లింగం ముదిరాజ్, ఎం ఆర్ ఆర్ యువసేన ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు చింతపట్ల జగదీశ్వర్ (కిరణ్.), ఎం ఆర్ ఆర్ యువసేన మంచాల మండలం అధ్యక్షుడు రావుల రాఘవ కురుమ.
ఎం ఆర్ ఆర్ యువసేన మంచాల మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగే మహేష్ యాదవ్, ఎంఆర్ఆర్ యువసేన యాచారం మండల అధ్యక్షుడిగా అఖిల్ పఠాన్ ఖాన్, ఎం ఆర్ ఆర్ యువసేన ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు నీళ్ల మహేష్ గౌడ్, పైన పేర్కొన్న వ్యక్తులకు ఎం ఆర్ ఆర్ యువసేన నియామక పత్రాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ వచ్చే ఎన్నికల్లో మల్ రెడ్డి రంగారెడ్డినీ బారీ మెజార్టీతో గెలిపించుకునేలా ఎం ఆర్ ఆర్ యువసేన పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షులు ఏదుళ్ళ పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకురాలు అమృత సాగర్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల బాల శివ గౌడ్,మాజీ ఎంపీపీ కొర్ర జ్యోతి శ్రీనివాస్ నాయక్, ఇబ్రహీంపట్న%శీ% మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్,ఎంపీటీసీ అరవింద్ నాయక్,ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సుబ్బురు పాండు,సుబ్బురు మల్లిక, లక్కరాజు ప్రశాంత్ కుమార్,మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్,గౌని బాలరాజ్ గౌడ్,కుంట్ల ఉదయ్ పాల్ రెడ్డి,పోలమోని రామకృష్ణ యాదవ్, నాయకులు సోప్పరి రవికుమార్,పెద్ది శ్రీకాంత్,సాయి తేజ,కొంకని విజయ్,ముత్యాల రాజశేఖర్, జమల్ పూర్ శ్యామ్ లాల్,ఇమ్రాన్.. సోహెల్,పగడాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు






**కుత్బుల్లాపూర్- ప్రభాత సూర్యుడు :** మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం మన బతుకమ్మ పండుగ అని కుత్బుల్లాపూర్ లోని నారాయణ స్కూల్ సుచిత్ర బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె హేమలత అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని పువ్వులు బాగా వికసించే కాలంలో జన వనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వచి భూమితో జలంతో మానవ అనుబంధాన్ని సంబురంగా జరుపబడుతుందనీ ఆమె అన్నారు. విద్యార్థులు మంచి వస్త్రాలు ధరించి మన సంస్కృతి సాంప్రదాయాల పాటలపై నృత్యాలు చేయడం అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, పాఠశాల డీన్ ప్రకాష్ గౌడ్, కోఆర్డినేటర్లు అంబిక ,దీప్తి , వైస్ ప్రిన్సిపల్ ప్రతిభ , యశోద, ఏవో చంద్రశేఖర్ ,పీఈటి శేఖర్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నినాదం

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్

**తురకయంజాల్ - ప్రభాత సూర్యుడు:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో స్థానిక కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడప కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి కలిసి గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలనే ఉదేశ్యంతో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈసారి ఏది ఏమైనా సరే కాంగ్రెస్ పార్టీ జెండా ఇబ్రహీంపట్నం గడ్డమీద ఎగరవేయాలని మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసి 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇ.సి. శేఖర్ గౌడ్,పీసీసీ సభ్యులు కాకుమాను సునిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గునమోని జయమ్మ,బి బ్లాక్ అధ్యక్షులు భాస్కర్ చారి



సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్,ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, సీనియర్ నాయకులు సామ భీం రెడ్డి,కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,కుంట గోపాల్ రెడ్డి,సహకార బ్యాంక్ డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్ రెడ్డి, దర్శన్, ప్రధాన కార్యదర్శులు దేవిరెడ్డి కమల్ రెడ్డి, ఓర్సు శ్రీనివాస్, నాయకులు గుండ శ్రీశైలం, పనాల మధుసూదన్ రెడ్డి, కొత్తకుర్మ కుమార్, గుడ్ల తిరుమలేష్, జలెంధర్ రెడ్డి,గుండ నరసింహ, భాస్కర్ రావు, గిరిధర్, చెక్క కిషన్, లక్ష్మిపతి, సంతోష్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ సర్టికెట్లతో ఉద్యోగాలు

**అదిలాబాద్- ప్రభాత సూర్యుడు :** ఇటీవల తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. స్థానికత ఆధారంగా సివిల్, ఏఆర్, టీఎస్-ఎస్పీ, అగ్నిమాపక విభాగాల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తారు. పోస్టుల సంఖ్యను బట్టి ఒక్కో జిల్లాలో కటాఫ్‌ను నిర్దేశించారు. ఈ పరీక్షల్లో కొందరు తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారు. ఈ వ్యవహారం కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోల్చితే కుమురం భీం జిల్లాలో కటాఫ్ మార్కులు తక్కువగా ఉన్నాయి. నకిలీ బోనఫైడ్ పత్రాలతో ఇతర జిల్లాలకు చెందిన వారు స్థానికతను మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివిన బోనఫైడ్ సర్టిఫికెట్ తో అభ్యర్థుల జిల్లా స్థానికతను అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారు. కనీసం నాలుగేళ్లు ఒకే చోట చదివినా ఆ జిల్లా వాసిగానే పరిగణిస్తారు. దీనికి తోడు కుమురం భీం జిల్లాలో మూతపడిన పలు ప్రైవేట్ పాఠశాలల పేరుతో కొందరు యువకులు తాము ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివినట్లు




నకిలీ బోనఫైడ్ పత్రాలను తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు అక్రమంగా ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు వస్తున్నాయి.దీంతో స్థానికులకు నష్టం వాటిల్లిందని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లికి చెందిన వ్యక్తి 2018లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు.ప్రస్తుతం మంచిర్యాల జిల్లా కేంద్రంలో పనిచేస్తున్నాడు. ఎనిమిదో తరగతి వరకు అదే మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివాడు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో కుమురం భీం జిల్లాలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన విషయం తెలిసిందే. దీంతో తృటిలో ఉద్యోగం కోల్పోయిన పలువురు అభ్యర్థులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇక్కడ కటాఫ్ తక్కువగా ఉంటుందని తెలిసి మూతపడిన పాఠశాల పేరుతో నకిలీ సర్టిఫికెట్ తీసుకుని ఉద్యోగం పొందారని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. దీంతో స్థానికులకు నష్టం వాటిల్లిందని వారు వాపోతున్నారు. కుమురం భీం జిల్లాలో ఃఅఆ-ఆ కేటగిరీలో సివిల్ పోస్టులకు 122 కటాఫ్ మార్కులు నిర్ణయించబడ్డాయి. మంచిర్యాల జిల్లాలో బీసీ-డీ కేటగిరికి కటాఫ్ మార్కులు 126 కాగా.. దీంతో ఇతర జిల్లాల వారు ఇక్కడ చదివినట్లు నకిలీ బోనాఫైడ్‌లు తీసుకుని ఉద్యోగాలు పొందినట్లు సమాచారం. ఈ లొసుగులను ఉపయోగించుకుని చాలా మంది అభ్యర్థులు చాలా సులభంగా ఉద్యోగాలు పొందినట్లు తెలుస్తోంది.

# ఇక కనీస వేతనం 26 వేలు...

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు**

వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థితిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలన్న చిరకాల డిమాండ్ అయిన తదుపరి వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని భావిస్తున్నారు జీతాల పెంపు కోసం ఉద్యోగులు 10 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. వారి పనితీరు ఆధారంగా ప్రతి సంవత్సరం వారి వేతనాన్ని సవరించాలి. దీన్ని 7వ వేతన సంఘంలోనే సిఫార్సు చేసింది. వేతనాల పెంపునకు వేతన కమిటీ వేయాల్సిన అవసరం లేదని కూడా చెబుతున్నారు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొత్త మార్గాన్ని ప్లాన్ చేస్తోందని కూడా అంటున్నారు. అయితే ఎలాంటి ప్రణాళిక సిద్ధం చేశారనే దానిపై ఇంకా సమాచారం లేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కొన్ని రోజులుగా ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లు సమర్పిస్తున్నారు. వీటిలో ముఖ్యమైనవి కరోనా కాలంలో నిలిపివేసిన గ్రాట్యుటీ, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి అమలు చేయడం, 8వ పే కమిషన్ ఏర్పాటు. ఈ క్రమంలోనే ఇటీవల 8వ వేతన సంఘం గురించి చాలా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. త్వరలోనే 8వ వేతన సంఘం అమలు.. ? కొత్త వేతన సంఘం అమల్లోకి వస్తే ఉద్యోగుల వేతనాలు ఎంత పెరుగుతాయి? ఇలాంటి అనేక సందేహాలు ఉద్యోగుల్లో తలెత్తుతున్నాయి. కొత్త పే కమిషన్ అమలులోకి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస బేసిక్ వేతనం సవరించబడుతుంది . తదుపరి వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వానికి ఇంకా ఆలోచన లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంట్ సమావేశంలో స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ వైఖరి మారవచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థికవేత్తల ఈ వాదనకు ఒక ముఖ్యమైన కారణం కూడా ఉంది.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు జూలై 2023 డీఏ పెంపు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈసారి డీఏ 3శాతం పెరుగుతుందని కొందరు, 4 శాతం పెంపు ఉంటుందని మరికొందరు చెబుతున్నారు. కానీ ధరల పెరుగుదలకు ప్రాతిపదికగా ఉన్న ఏఐసీపీఐ ఇండెక్స్‌ను పరిశీలిస్తే.. 4 శాతం మేర ధరలు పెరుగుతాయని చెబుతున్నారు.

# మారుమూల గ్రామ విద్యార్థిని అమెరికా వెళ్ళిరావడం గొప్ప విషయం

**కౌతళం- ప్రభాత సూర్యుడు :** ఎక్కడో కర్ణాటక సరిహద్దున మారుమూల గ్రామ విద్యార్థిని శివలింగమ్మ ప్రభుత్వ ప్రోత్సాహంతో అమెరికా వెళ్ళిరావడం చాలా గొప్ప విషయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టరమేష్ అన్నారు. అమెరికా టూర్ ముగించుకొని తిరిగి రాష్ట్రానికి చేరుకున్న సందర్భంగా శివలింగమ్మ సోమవారం తాడేపల్లి లో ముఖ్యమంత్రి ఎబ జగన్మోహన్‌రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ విద్యార్థి తోపాటు తల్లిదండ్రులను అభినందిస్తూ విదేశీ విద్య దీవెన ద్వారా అబ్రాడ్ చదువులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహకారం అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. కౌతళం మండలం పొదలకుంట గ్రామానికి చెందిన దంపతులు సోమనాథ్, గంగమ్మ ల చిన్న కూతురు శివలింగమ్మ ఇటీవల అమెరికా వెళ్లొచ్చి సీఎం చేత ప్రశంసలు అందుకున్న నేపథ్యంలో స్థానిక బీమాస్ హాల్ లో ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి బీజేపీ కార్యవర్గ సభ్యులు విట్ట రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏడుసముద్రాలు దాటి అమెరికా వెళ్లాలంటే కోటేశ్వర్లు అయి ఉండాలనేది గతంలో మాట అని అయితే ఈ రోజుల్లో టాలెంట్ ఉంటే చాలు సప్త సముద్రాలు దాటవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో అనేకస్కిల్స్ ఉన్నాయని అయితే ప్రదర్శించుకోవడానికి సరైనా ప్లాట్ ఫామ్ లేక శివలింగమ్మ లాంటి టాలెంట్ కలిగిన అనేక మంది పేద విద్యార్థులు మెరుగైన అవకాశాలకు నోచుకోలేకపోతున్నారని అన్నారు. ప్రతిభ గల స్టూడెంట్స్‌ను గుర్తించి వారు మరింత విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అందుకోవడానికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందించడం హర్షనియమన్నారు. ప్రపంచంలోనే ఖ్యాతి గాంచినఅమెరికా వైట్ హౌస్ ను యాత్రికులుగా మనం బయట నుండి చూడాల్సిందేనని అయితే సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన శివలింగమ్మ వైట్ హౌస్ లోపలకు వెళ్లి చూడడం అరుదైన అవకాశమనివిట్ట రమేష్ అన్నారు. బిడ్డల చదువు అంటేనే కార్పొరేట్ వైపు చూసే ఈ రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన అవకాశాలను మరెందరో పేద టాలెంటెడ్ విద్యార్థులు అందిపుచ్చుకోని చదువులో రాణించాలని అయన ఆకాంక్షించారు.అనంతరం శాలువ పూల మాలతో విద్యార్థిని శివలింగమ్మ తోపాటు తండ్రి సోమనాథ్ ను విట్ట రమేష్ సన్మానించి అభినందించారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజ్ మాట్లాడుతూ గ్రామీణ ఆణిముత్యాల పేరుతో ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం విదేశీ విద్య దీవెన పేరుతో ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతోఅభినందనీయమని అన్నారు. మా అన్న కూతురు ఇలాంటి అరుదైన అవకాశం అందిపుచ్చుకొని సొంత ఊరికి జిల్లాకే కాకుండా మా కుటుంబానికి ఎనలేని గౌరవం తీసుకొచ్చిందని కొనియాడారు. అనంతరండివిజన్ కార్యదర్శి మునెప్ప, సత్కరించారు. అదేవిదంగా మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఊసేని, తదితరులు కేక్ కట్ చేసి, శాలువా పూలమాలతో శివలింగమ్మకు అభినందనలు తెలిపారు.

# ఇస్రో ప్రయివేటీకరణను ఆపాలి

**రెండో స్పేస్‌పోర్ట్ నుండి ఇస్రో స్వీయ శాటిలైట్లను కూడా ప్రయోగించడానికి అనుమతించాలి**



**బెంగళూరు- ప్రభాత సూర్యుడు:** తమిళనాడులో ఏర్పాటు చేయనున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రెండో స్పేస్‌పోర్ట్ (అంతరిక్ష పరిశోధన కేంద్రం) నుండి ఇస్రో శాటిలైట్లను కూడా ప్రయోగించడానికి అనుమతించాలని, ప్రయివేటీకరణను ఆపాలని కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీ.సీ.జీ.జీ.ఓ.ఓ) జాతీయ అధ్యక్షులు వి.కృష్ణ మోహన్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం శ్రీహరి కోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) స్పేస్‌పోర్ట్ నుంచి ఇస్రో స్వీయ వ్యోమ నౌకలను పంపడంతో పాటు ప్రయివేటు వ్యోమనౌకలను, కృత్రిమ ఉపగ్రహాలను పంపిస్తున్న విధంగా తూత్తుకుడి జిల్లాలోని కులశేఖరపట్టణంలో నిర్మించే రెండో స్పేస్‌పోర్ట్ నుండి కూడా ఇస్రో స్వీయ శాటిలైట్లను ప్రయోగించడానికి అనుమతించాలని కోరారు. అయితే ఇక్కడ నిర్మించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్ (ఎస్ఎస్ఎల్వి)ను ప్రైవేట్ రంగం మాత్రమే వినియోగిస్తుందని, ఇస్రో రాకెట్లు ప్రయోగించబోరనే నిర్ణయాన్ని తప్పుబట్టారు. సుమారు రెండేళ్లలో అందుబాటులోకి రానున్న స్పేస్‌పోర్టు కోసం అవసరమైన రెండు వేల ఎకరాల భూమిని ప్రభుత్వం ఇస్రోకు అప్పగించినట్లు, ఇక నుంచి ప్రయివేటు రంగానికి సంబంధించిన వ్యోమనౌకలను, ఉపగ్రహాలను మాత్రమే కులశేఖరపట్టణంలో నిర్మించే స్పేస్‌పోర్టు నుంచి పంపించనున్నారని వి. కృష్ణ మోహన్ తెలిపారు. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని, ప్రయివేటు రంగ శాటిలైట్లను మాత్రమే నింగిలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రయోగ కేంద్రాన్ని వినియోగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఐఎన్-స్పేస్) చైర్మన్‌ను కోరారు.

# మజ్లీస్ చేతిలో కేసీఆర్ కారు స్టీరింగ్

**- కేటీఆర్ ను సీఎం చేయడానికి కేసీఆర్ ప్రయత్నం - కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



**సికింద్రాబాద్- ప్రభాత సూర్యుడు:** బీజేపీ ఆధ్వర్యంలో సిక్ విలేజ్ లోని ఇంపీరియల్ గార్డెన్స్ లో మేధావుల సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ప్రకాష్ జవదేకర్, ఎంపీలు లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్, పార్టీ నేతలు డీకే అరుణ, ఇంద్రసేనారెడ్డి, ఎమ్మెల్సీ ఎవీఎన్ రెడ్డి, రామచంద్రరావు, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. వివిధ వర్గాలకు చెందిన మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమిత్ షా మాట్లా డుతూ కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేయటానికి.. కవిత జైలుకు పోకుండా కాపాడు కోవటానికి కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి సిద్ధాంతాలతో పనిలేదు. బిజెపి మాత్రమే సిద్దాంతానికి అనుగుణంగా నడుస్తుంది. కేసీఆర్ కారు స్టీరింగ్ మజ్లీస్ చేతిలో ఉందని ఆరోపించారు. తెలంగాణలో పదేళ్ళు అవినీతిలో మునిగిపోయిన బీఆర్ఎస్ కు మళ్ళీ అవకాశం ఇవ్వొద్దు. రానున్న ఐదేళ్ళు మంచి పాలన ఎవరు ఇవ్వగలరో తెలంగాణ సమాజం ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలు. కుటుంబ, అవినీతి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ను పక్కన కూర్చోపెట్టుకోబోమని అన్నారు. మజ్లిస్ తో కలసి ప్రభుత్వాన్ని నడుపుతోన్న కేసీఆర్ ను బిజెపి దగ్గరకు రానివ్వదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒకేగూటి పక్షులు. కేసీఆర్ చెప్పిన నీళ్ళు, నిధులు, నియామకాల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజలు తమ ఓటును ఈసారి భారతీయ జనతా పార్టీ ఓటు వేయాలని కోరుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులు అవినీతి మయంగా మార్చిన్రు. తొమ్మిదేళ్ళల్లో తెలంగాణకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల నిధులు ఇచ్చింది. కేసీఆర్.. తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికే పనిచేస్తున్నారు. కుటుంబ పార్టీలు తెలంగాణకు అవసరం లేదు. కేసీఆర్ పార్టీ మజ్లిస్ తో కలసి ప్రభుత్వాన్ని నడపటం సిగ్గుచేటు. బిజెపి తెలంగాణలో అధికారికంలోకి రాగానే గ్రామగ్రామాన తెలంగాణ విమోచన దినోత్సవాలు అధికారికంగా నిర్వహిస్తాం. భారతీయ జనతా పార్టీకి అవకాశమిస్తే.. తెలంగాణను అభివృద్ధిలో ముందుంచుతామని అన్నారు.

# రాజాసింగ్ వ్యవహారం తేలేనా!



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. కానీ బీజేపీ తమ ఎమ్మెల్యే రాజాసింగ్ పై సస్పెన్షన్ ఎత్తివేయలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే రాజా సింగ్ కు ఈసారి పోటీ చేసే ఛాన్స్ దక్కుతుందా? పార్టీ సస్పెన్షన్ వేటు తొలగిస్తుందా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వేటు ఇలాగే కొనసాగితే రాజాసింగ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది రాజకీయవర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కరుడు గట్టిన హిందూత్వ వాదిగా వివాదాల్లో నిలుస్తూ ఉంటారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే. పార్టీలో సీనియర్ నేతగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్.. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా సస్పెన్షన్ వేటు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లో మునావర్ ఫారూక్ షో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఓ వర్గాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ ఘాటు విమర్శలు చేశారు. ఓ వీడియో రిలీజ్ చేశారు. రాజాసింగ్ వ్యవహారం తీవ్ర వివాదాస్పదమయింది. రాజాసింగ్ పార్టీ లైన్ దాటారని.. సస్పెండ్ ఎందుకు చేయవద్దో చెప్పాలని బీజేపీ హైకమాండ్ నోటీసులు జారీ చేసింది. నేరుగా కేంద్ర నాయకత్వమే రాజాసింగ్ పై వేటు వేయడంతో.. రాష్ట్ర నాయకత్వం ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది.ఎన్నికల షెడ్యూల్ రావడంతో బీజేపీ రాష్ట్ర నాయకత్వం గోషామహల్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చర్చనీయాంశంగా మారింది. అయితే బీజేపీ టికెట్ ఇవ్వకపోతే ఎన్నికల నుంచే తప్పుకుంటానని రాజాసింగ్ ఇటీవల తెలిపారు. కాగా ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేత అంశంపై కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర పార్టీ చేతుల్లో ఉందని చెబుతున్నారు. రాజాసింగ్ పై సస్పెన్షన్ ఎత్తివేసినా ఆయన్ను అసెంబ్లీకి కాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించే అవకాశముందనే చర్చ జరుగుతోంది.గోషామహల్ నుంచి మరో నేతకు టికెట్ ఇవ్వాలని ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. విక్రమ్ గౌడ్ కు ఇవ్వాలని భావి?సతున్నరు. దానికి రాజాసింగ్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. గోషామహల్ నియోజకవర్గంలో ఉత్తరాదికి చెందిన వారు ఎక్కువగా ఉంటారు. అలాగే? ముస్లిం జనాభా కూడా ఎక్కువగానే ఉంటారు. అయితే హిందువులు మెజార్టీ కావడంతో మజ్లిస్ వ్యూహాత్మకంగా .. అభ్యర్థిని నిల బెట్టుకుండా బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తూ వస్తోంది. తెలంగాణలో ఉన్న అతి చిన్న నియోజకవర్గాల్లో ఒకటి అయిన గోషామహల్ కు ఎమ్మెల్యే అయిన రాజాసింగ్ తిరుగులేని నేతగా మారారు. ఆయనకు సొంత ఫాలోయింగ్ ఉంది. ఒక వేళ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

# ప్రచారాలకు నిలువెత్తు నిదర్శనం

**- జాతీయ రహదారిపై దర్శనమిస్తున్న భారీ హోర్డింగ్స్**

**-పెద్ద అంబర్ పేట్ హైవే పై ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన హోర్డింగ్**




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** గత కొద్ది రోజుల నుండే తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. నువ్వా, నేనా అన్నట్లు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు ప్రధాన పార్టీలు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తూ.. జాతీయ స్థాయి నాయకులు సైతం రాష్ట్రాన్ని చుట్టేస్తూ తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నారు. గెలుపు తమదేనంటే తమది అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణానైనా వచ్చే అవకాశం ఉండడంతో అధికార బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నం చేశారు. ఇంతలోనే ఈనెల 9న ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో రాజకీయాలు మరీ హీటెక్కాయి. అప్పటి నుంచి తెలంగాణ అంతటా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ అధికారిక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా ఎలక్షన్ కమిషన్ ఆధీనంలోకి వెళ్ళింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ పోలీసులు విస్తృతస్థాయి వాహనాల తనిఖీలు చేపట్టారు. కానీ కొన్ని శాఖల అధికారులు మాత్రం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రోత్సహించేలా విధులు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ ప్రచార ఆర్భాటాలు లేకుండా ఫ్లెక్సీలు, పార్టీలకు సంబంధించిన గోడలపై రాతలు లేకుండా చూసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఇప్పటికి పార్టీల, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన హోర్డింగులు కొన్నిచోట్ల దర్శనమిస్తున్నాయి. తాజాగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి విజయవాడ జాతీయ రహదారిపై గతంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి, అధికార బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంబంధించిన హోర్డింగులు ఇంకా కండ్లకు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అధికారులు మాత్రం వాటిపై దృష్టి సారించలేదు. ఇలాంటి హోర్డింగులు, ఫ్లెక్సీలు, గోడల పై రాతలు ప్రధాన రహదారుల గుండానే కాకుండా, ఇతర మార్గాలలో కూడా లేకుండా, జనాలు ప్రలోభాలకు లోను కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని రాజకీయ విమర్శకులు భావిస్తున్నారు.

# 100 శాతం ఎలక్ట్రిక్ బస్సుల ఓఆర్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత నెలలోనే 25 ఎలక్ట్రిక్ బస్సులనుప్రవేశపెట్టింది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ). ఎలక్ట్రిక్ బస్సులు అలా రోడ్డెక్కాయో లేదో... ఇలా ప్రయాణికుల మనసు దోచుకున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించేందుకు హైదరాబాద్‌వాసులు ఇష్ట పడుతున్నారు. దీంతో 25 ఎలక్ట్రిక్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నారు. దీంతో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను రోడ్డెక్కించాలని భావిస్తోంది టీఎస్ఆర్టీసీ. గ్రేటర్ పరిధిలో తిరుగుతున్న 25విద్యుత్ బస్సుల్లో 10 బస్సులను పుష్పక్ పేరుతో ఎయిర్‌పోర్టు వరకు నడుపుతున్నారు. మిగిలిన 15 బస్సులను బాచుపల్లి నుంచి వేవ్‌రాక్, సికింద్రాబాద్ నుంచి వేవ్‌రాక్ వరకు రెండు మార్గాల్లోనడుపుతున్నారు. ఈ బస్సులకు ఫుల్ డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ బస్సులో జర్నీ చేసేందుకు నగర ప్రయాణికులు ఇష్ట పడుతున్నారు. దీంతో ఎలక్ట్రిక్ బస్సుల్లో 100 శాతం ఆక్యూపెన్సీ నమోదవుతోంది.ఫలితంగా ఆర్టీసీకి లాభాల పంట పండుతోంది. ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్న బాచుపల్లి నుంచి వేవ్‌రాక్, సికింద్రాబాద్ నుంచి వేవ్‌రాక్ మార్గాల్లో ఐటీ, బ్యాంకు, ఇతర రంగాలకు చెందిన ఉద్యోగులు పెద్దసంఖ్యలోప్రయాణం చేస్తున్నారని సమాచారం. ప్రయాణ దూరం ఎక్కువైనా... ఏసీలో హ్యాపీగా వెళ్లొచ్చని వీరంతా ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించేందుకు ఇష్టపడుతున్నారని అంచనా వేస్తున్నారు. అంతేకాద... విద్యుత్ ఏసీ బస్సుల్లో టికెట్ చార్జీలు కూడా తక్కువే.

సామాన్యులకు అందు బాటులోనే చార్జీలు ఉంటున్నాయి. 50 నుంచి 60 రూపాయలతోనే ప్రయాణించవచ్చు. మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలతో పోలిస్తే.. 5రూపాయలు మాత్రమే అదనం. పైగా ఎలక్ట్రిక్ బస్సుల్లో ఏసీ ఉంటుంది. దీంతో... చాలా మంది ఎలక్ట్రిక్ బస్సులను ప్రిఫర్ చేస్తున్నారు. ఇక... నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్డుకు వెళ్లే పుష్పక్ బస్సులతో పోలిస్తే.. ఎలక్ట్రిక్ బస్సుల్లో చార్జీలు చాలా తక్కువ. ఇది కూడా ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగేందుకు ఒక కారణమని అంటున్నారు ఆర్టీసీఅధికారులు.ఏదిఏమైనా ఎలక్ట్రిక్ బస్సులు.. హైదరాబాద్ నగర ప్రయాణికుల మనసు దోచుకుంటున్నాయి. దీంతో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది టీఎస్ఆర్టీసీ. మరో వెయ్యివిద్యుత్ బస్సులను త్వరలోనే రోడ్డెక్కించబోతున్నారు. రెండు, మూడు నెలల్లో మరో వెయ్యి విద్యుత్ బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ హానికలగదు. అందుకే ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణి కులకు చేరువ చేసి.. దశలవారీగా ఆ బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయత్ని స్తోంది.



హైదరాబాద్‌లో వాహన సంఖ్య రోజురోజుకూ పెరిగిపో వడంతో... పొల్యూషన్ కూడా స్రుతి మించుతోంది. గాలి మొత్తం దుమ్ముధూళితో నిండిపోతోంది.

వాయు కాలుష్యంతోపాటు శబ్ద కాలుష్యం... నగర వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వాతావరణం ఆక్సిజన్ లెవల్స్ పడిపోయేలా చేస్తోంది. ఇలానే కొనసాగితే... హైదరాబాద్ కూడా పొల్యూషన్‌లో మరో ఢిల్లీ అయ్యే ప్రమాదం ఉంది. అందుకే టీఎస్ఆర్టీసీ అధికారులు... ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ మార్గాలపైదృష్టిపెడుతున్నారు. నగరంలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే బస్సులను తగ్గించి.. క్రమంలో ఎలక్ట్రిక్ బస్సులను నగర వాసులకు చేరువచేసే ప్రయత్నం చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల వాయు, శబ్ద కాలుష్యం తగ్గుతుంది. వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి కూడా పెరుగుతుంది. అందుకే ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచబోతోంది టీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో రెండు, మూడు నెలల్లో మరో వెయ్యి ఎలక్ట్రిక్‌బస్సులు రోడ్డెక్కబోతున్నాయని అధికారులు ప్రకటించారు. అయితే... ఈ బస్సులో 50 మాత్రం ఏసీ బస్సులు. మిగిలినవి నాన్ ఏసీ బస్సులు. ఈ బస్సులను పలు మార్గాల్లో నడపున్నారు. దీంతో ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

# తెలంగాణలో 9,810 మంది లైసెన్స్‌డ్ గన్‌లు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** తెలంగాణలో ఎన్నికల యుద్ధం మొదలైంది. ప్రధాన పార్టీలు తమ తమ బలాలను ప్రదర్శించేందుకు సిద్ధమయ్యాయి. నవంబర్ 30న పోలింగ్ ఉండగా.. పోలింగ్‌కు ముందు ఒక రోజు వరకు ప్రచార పర్వం సాగనుంది.ఇందుకోసం ప్రధాన పార్టీల నేతలు సమాయత్తం అవుతున్నారు. ఎవరి వారు తమ తమ షెడ్యూల్‌ను ఖరారు చేసుకుంటున్నారు.నేతల ప్లాన్స్ ఇలా ఉంటే.. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ రక్షణ చర్యలు చేపడుతున్నారు పోలీసులు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, బంగారం, ఇతర గిఫ్ట్‌ల రవాణాను ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టిఅడ్డుకుంటున్నారు. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా. ముందస్తుగా లైసెన్స్‌డ్ గన్స్‌ను సరెండర్ చేయాలని సదరు వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు సీపీ సీవీ ఆనంద్. నేతలప్లాన్స్ ఇలా ఉంటే.. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ రక్షణ చర్యలు చేపడుతున్నారు పోలీసులు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలను ప్రలోభాలకు గురి చేసేడబ్బులు, బంగారం, ఇతర గిఫ్ట్‌ల రవాణాను ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి అడ్డుకుంటున్నారు. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా. ముందస్తుగా లైసెన్స్‌డ్ గన్స్‌ను సరెండర్చేయాలని సదరు వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు సీపీ సీవీ ఆనంద్.ఇదిలాఉంటే.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో లైసెన్స్‌డ్ గన్స్ వ్యవహారం మరోసారి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో9,810 మంది అధికారికంగా గన్స్ కలిగి ఉన్నారు. ఈ లెక్కలల్లో రాష్ట్రాల జాబితాలో టాప్‌లో ఉత్తరప్రదేశ్ ఉండగా.. కేంద్రపాలిత ప్రాంతాల్లో జమ్ముకశ్మీర్ అగ్రస్థానంలో ఉంది. ఇక ఉత్తరాదితో పోలిస్తే..దక్షిణాదిలో కర్నాటక మినహా మిగతా రాష్ట్రాల్లో లైసెన్స్‌డ్ గన్స్ కలిగిన వారి సంఖ్య చాలా తక్కువ.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215




# నకిరేకల్‌లో.. నెగ్గేదెవరు?

- వేముల వీరేశం విజయం నల్లేరు మీద నడకేనా ?
- స్వచ్ఛంద సేవ, ప్రజాబలమే ఆయన్ను గెలిపిస్తుందా!
- కాంగ్రెస్ అభయ 'హస్తం'తో మెజారిటీ ఖాయమా!
- కామ్రేడ్లు సహచరుడికి భుజం కలుపనున్నారా!
- ఆరు నూరైనా వీరంటున్నదే విజయమంటున్న ప్రజలు







ప్రభాత సూర్యుడు, స్టేట్‌బ్యూరో ప్రతినిధి

కొంత కాలంగా అయోమయంగా ఉన్న నకిరేకల్ పాలిటిక్స్‌లో వేముల వీరేశం కాంగ్రెస్ లో చేరికతో ఒక్కసారిగా జోష్?వచ్చింది. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజా బలానికి, సిట్టింగ్ ఎమ్మెల్యే డబ్బు సంచులకు మధ్య పోటీ హోరాహోరీగా సాగనుందన్న వాదన వినిపిస్తోంది. అధికార పార్టీ ఎన్ని వందల కోట్లతో వచ్చినా.. నకిరేకల్ గడ్డపై 'హస్తం' హవాను ఆపలేరని కాంగ్రెస్ క్యాడర్, వీరేశం ఫాలోవర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా సరే మరోసారి తన బెర్తును నిలబెట్టుకోవాలని చిరుమర్తి లింగయ్య పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. వెరసి నకిరేకల్? నియోజకవర్గ ఎన్నికలు హాట్ హాట్‌గా సాగేలా కనిపిస్తున్నాయి.

**2009లో నియోజకవర్గ పునర్విభజనలో ఏర్పడిన నకిరేకల్..**

నల్గొండ జిల్లాలో నకిరేకల్? నియోజకవర్గం 1957లో ఏర్పడింది. ప్రస్తుతం నియోజకవర్గంలో దాదాపు 2.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్, రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు మండలాలతో కలిపి నకిరేకల్ (ఎస్సీ) రిజర్వ్‌డ్‌గా మారింది. అంతకు ముందు నాన్ రిజర్వ్‌డ్‌గా ఉన్న టైమ్‌లో నకిరేకల్ కమ్యూనిస్టుల కంచుకోటగా ఓ వెలుగు వెలిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్ష పార్టీలకు బలమైన కేంద్రంగా నిలిచింది. బొమ్మగాని ధర్మ భిక్షం మొదలుకుని, నర్రా రాఘవరెడ్డి, నోముల నర్సింహ్మయ్య లాంటి నేతలు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారుడు వేముల వీరేశం మొట్టమొదటిసారిగా నకిరేకల్ నుంచి విజయకేతనం ఎగరవేశారు. 2014 18 మధ్య కాలంలో నియోజకవర్గంలో తనదైన మార్క్‌తో తిరుగులేని నేతగా ఎదిగారు. కానీ 2018లో వచ్చిన ముందస్తు ఎన్నికల్లో వీరేశం.. ఓ ఇండిపెండెంట్ కు వచ్చిన ట్రక్కు గుర్తు వల్ల స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు.

**వీరేశం గెలుపు ఖాయమేనా?**

ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ భావిస్తున్న నియోజకవర్గాల్లో నకిరేకల్ ఒకటి. మిగతా స్థానాల్లో పరిస్థితి ఎలా ఉన్నా... నకిరేకల్?నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున అభ్యుదయ భావాలు, ప్రజా బలం కలిగిన యువనాయకుడు వేముల వీరేశం బరిలో నిలవడం దాదాపు ఖాయమైనట్లే.! వీరేశం ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో టికెట్ కన్ఫామ్ హామీతోనే పార్టీలో చేరారని తెలుస్తోంది. జనశక్తి నేతగా, మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన వీరేశం ప్రజల కష్టనష్టాలను చాలా దగ్గరగా చూశారు. తనదైన విధానాలతో ప్రజలకు కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ నియోజకవర్గమంతా తన క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా చిరుమర్తి లింగయ్యను రాజ కీయాల్లోకి తీసుకువచ్చి, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్?, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈసారి వేముల వీరేశంను గెలిపించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతానని నకిరేకల్ వేదికగా ప్రకటించారు. వీరేశం గెలుపు ఎప్పుడో ఖాయమైందని మెజారిటీ పెంచు కుంటే చాలు అంటూ ధీమా వ్యక్తం చేశారు. నల్గొండలో తనకు ఎక్కువ మెజారిటీ వస్తుందో, లేదా వీరేశంకు ఎక్కువగా వస్తుందో చూడాలనడం కొస మెరుపు కూడా.. వెంకట్‌రెడ్డి ఇచ్చిన ఈ ధీమా తనకు వెయ్యి ఏనుగుల బలమని వీరేశం ప్రకటించాడు కూడా..

**సొంత చరిష్మాయే వీరేశం బలం..**

ఎన్నికల గుర్తు కారణంగా ఓడిపోయిన వీరేశం తాను ఎమ్మెల్యేగా ఓడిపోయానని ప్రజా సేవ ఏనాడు ఆపలేదు. దాంతో ఆయనకు వ్యక్తిగతంగా నియోజకవర్గంలో సానుభూతి సుమారు 60 శాతం కంటే ఎక్కువగా పెరిగింది. ముఖ్యంగా వీరేశం కరోనా కష్టకాలంలో నియోజకవర్గంలోని .. అన్ని మండలాల్లో గ్రామ గ్రామాన తిరుగుతూ ఇంటి మనిషిలా స్వచ్ఛందంగా సేవలందించారు. కరోనా వచ్చిందంటేనే ఆమడ దూరంలో కుటుంబ సభ్యులు కూడా ఉన్న పరిస్థితుల్లో కరోనాతో చనిపోయిన వారి మృతదేహాలను కూడా ఆయన ఖననం చేశారు. సొంత కుటుంబ సభ్యులు కూడా డెడ్?బాడీలను ముట్టుకోని పరిస్థితుల్లో ఆయన స్వతహాగా ఇలా చేయడంతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. దాంతో ఆయనపై ప్రజల్లో సానుభూతి బాగా పెరిగింది. అప్పటి నుంచి ఆయనను నియోజకవర్గ ప్రజలు ఒక కుటుంబ సభ్యుడిగా చూస్తున్నారు. ఆయన పీడీఎస్?యూ, జనశక్తి ఉద్యమాల నుంచి రావడంతో నియోజక వర్గంలోని పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో క్యాడర్? ఎక్కువగా ఉంది.

**నకిరేకల్?లో.. పార్టీల వారీగా ఓటు బ్యాంకు..**

ఇండిపెండెంట్?గా బరిలో నిలిచినా.. గెలిచేలా నియోజకవర్గంలో బాటలు వేసుకున్న వీరేశం కు కాంగ్రెస్?పార్టీ నుంచి పోటీ చేయడం భారీ మెజారిటీ సమకూర్చే అవకాశం ఉంది. పార్టీలకు ఓటు బ్యాంకు పరంగా చూస్తే.. నకిరేకల్?నియోజకవర్గంలో బీఆర్ఎస్?కు 30 శాతం, కాంగ్రెస్?41 శాతం, బీజేపీ 10, ఇతరులు 19 శాతం ఉన్నారు. ఈ 19 శాతంలో సగం వీరేశంకు వచ్చినా భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉంది.

**కామ్రేడ్లు వీరేశం వైపే..**

నకిరేకల్ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట. సీపీఎం అడ్డా..1962 నుంచి ఇక్కడ సీపీఎం హవా నడుస్తోంది. 1957లో మొదట పీడీఎఫ్? గెలవగా..ఆ తర్వాత నుంచి సీపీఎం గెలుస్తూ వస్తుంది. 1972లో కాంగ్రెస్ ఒకసారి గెలిచింది. అంతే ఇంకా అన్నీ సార్లు సీపీఎం గెలిచింది. 2004 వరకు సీపీఎం నకిరేకల్ లో 9 సార్లు గెలిచింది. అయితే 2014 లో వేముల వీరేశంకు కమ్యూనిస్టులు ఔట్?రైట్?గా సపోర్ట్? చేయడంతో ఆయన ఆ ఎన్నికల్లో గెలుపొందారు. అనంతరం 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి లింగయ్య గెలిచారు. అప్పుడు కూడా కాంగ్రెస్ కు టీడీపీ, కమ్యూనిస్టుల మద్దతు ఉండడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు కాంగ్రెస్?తో పొత్తు పెట్టుకునే అవకాశాలు మెజారిటీగా ఉండడంతో వీరేశం కు భారీ మెజారిటీ వచ్చే అవకాశం కూడా ఉంది.

**'వీరన్న యువసైన్యం' ఆయువు పట్టు..**

ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది కంపెనీలతో "మెగా జాబ్ మేళా" లు నిర్వహించారు. అలా నియోజకవర్గంలోని యువతకు వేలాది సంఖ్యలో ఉద్యోగాలు ఇప్పిస్తూ.. వారికి దగ్గరయ్యారు. ఆయన ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రారంభించిన

(మొదటి పేజీ తరువాయి)

నాటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నపుడు గవర్నమెంట్?స్కూళ్లలో వలంటీర్ల ద్వారా ఆంగ్ల విద్యను అందించారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రజలకు ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలకు ఉద్దీపన ద్వారా సుమారు 3 నెలలు ఫ్రీ కోచింగ్ అందించారు.

**వీరేశంనే గెలిపించుకుంటాం..**

'మాకు కావలసింది అధికారం ఉన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాదు.. అధికారం..ఎమ్మెల్యే పదవి ఉన్నా.. లేకున్నా.. ఆపదొచ్చింది అంటే మా మధ్యన వాలిపోయే.. కరోనా కాలంలో మా ప్రాణాలకు తన ప్రాణాలు అడ్డేసి కాపాడిన వేముల వీరేశం మాకు కావాలి. ఆయనను ఓడించాలని అధికార పక్షం ఎన్ని ఎత్తులు వేసి.. డబ్బు మూటలతో వచ్చినా.. ఎన్ని కుట్రలు పన్నినా.. ఈసారి వీరేశం విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం' అని నియోజకవర్గ ప్రజలు ముక్త కంఠంతో చెప్పున్నారు.